
16.10.2024 MALKAJGIRI TELENGANA FOLLOW: QUICKTODAY.COM

# క్విక్ టుడే

QUICK TODAY DAILY తెలుగు దినపత్రిక

EDITOR: GILLALA BUCHI REDDY 8125972476 సంపుటి: 00 సంచిక: 00 పేజీలు: 5 పేజీలు: 5 RNI NO: TELTEL/2023/86487 QUICKTODAYNEWS.COM



భారత్‌కు ఎదురుందా? ప్రత్యర్థి ఎవరైనా సొంతగడ్డపై అపజయమే లేకుండా దూసుకు పోతున్న భారత క్రికెట్ జట్టు బుధవారం నుంచి మరో అగ్రశ్రేణి జట్టుతో టెస్టు సమరానికి సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా నేటి నుంచే మొదటి టెస్టు ఆరంభం కానున్నది.



## సీఈసీ హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

పితౌరాగఢ్: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఉత్తరాఖండ్‌లోని పితౌరాగఢ్‌లో బుధవారం నాడు అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. వాతావరణ ప్రతికూలత కారణంగా సీఈసీతో పాటు రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ ఎన్నికల అధికారి విజయ్ కుమార్ జాగ్దాండే ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను రాలామ్ గ్రామంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే సీఈసీతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈసీ సురక్షితంగా ఉన్నట్టు ఆయన వెల్లడించారు.



## రేపు హర్యానాకు చంద్రబాబు

క్విక్‌టుడే, హైదరాబాద్

హర్యానా ముఖ్యమంత్రిగా నయా బ్ సింగ్ సైనీ గురువారం ప్రమా ణం చేయనున్నారు. ఆయన ఆహ్వానం మేరకు ఈ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరు కానున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు విజయ వాడ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి.. 11 గంటలకు చండీఘర్ చేరుకుంటారు.

# పోరాటమే

## హైడ్రాపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి



02

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కీలక సమావేశం

### మూసీ ప్రాజెక్ట్‌లో లక్షల కోట్ల స్కామ్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

#### కేటీఆర్‌పై కేసు నమోదు..

ప్రస్తుతం తెలంగాణలో మూసీ వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంపై అధికార కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో భారీ దోపిడీకి కుట్ర చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

#### కేటీఆర్ ట్వీట్ ఇదే..

"బడా భాయ్ (ప్రధాని మోదీ) రాష్ట్రంలో పత్తి రైతులకు పట్టాభిషేకం జరుగుతుంటే చోటా భాయ్ (రేవంత్ రెడ్డి) పాలనలో మాత్రం పత్తి రైతులు చిత్తు అయ్యారు. గుజరాత్‌లో మద్దతు ధరకు మించి క్వింటా పత్తి ధర రూ.8,257 పలుకుతోంది.

క్విక్‌టుడే, హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కీలక సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా మూసీ సుందరీకరణ, హైడ్రాపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చర్చించనున్నారు. అనంతరం మూసీ, హైడ్రాపై భవిష్యత్ కార్యచరణను ప్రకటించనున్నారు. బాధితుల తరుపున ఇప్పటికే బీఆర్ఎస్ లీగల్ సెల్ కోర్టుల్లో కేసులు వేసింది. ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే.. బాధితులతో కలసి ప్రత్యక్ష పోరటాం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.



02

## వైసీపీ నేత సజ్జలకు బిగ్ షాక్

క్విక్‌టుడే, అమరావతి

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసులు దూకుడు పెంచారు. వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేశారు. 2021లో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయనకు మంగళగిరి గ్రామీణ పోలీసులు నోటీసులు ఇచ్చారు.



02

## హరియాణా సీఎంగా సైనీ రేపు ప్రమాణ స్వీకారం

హరియాణా సీఎంగా నయబ్ సింగ్ సైనీ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. బుధవారం హరియాణా బీజేపీ శాసనసభా పక్ష భేటీ జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ పరిశీలకులుగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు.



02

## నైజీరియాలో ఘోర ప్రమాదం

నైజీరియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 94 మంది దుర్మరణం చెందారు. జిగావా రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీస్ ప్రతినిధి లావన్ ఆడమ్ పేర్కొన్నారు.



02

## నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం

క్విక్‌టుడే, హైదరాబాద్


డ్రగ్స్, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం మోపాలని డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ టాస్క్ ఫోర్స్ అధికారులను అదేశించారు. మంగళవారం అబ్కారీ భవన్‌లో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు



02

## మోదీ దీపావళి గిఫ్ట్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులు, పెన్షనర్లకు దీపావళి కానుకగా 3 శాతం కరవు భత్యాన్ని పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మూలవేతనంలో 50 శాతం ఉన్న డీఎం 53 శాతానికి చేరుతుంది.



02

## ఎంపీ లక్ష్మణ్‌కు కీలక పదవి

క్విక్‌టుడే, హైదరాబాద్

తెలంగాణ బీజేపీ సీనియర్ నేత డాక్టర్ కె లక్ష్మణ్‌కు జాతీయ స్థాయిలో కీలక పదవిని అప్పగించింది ఆ పార్టీ అధిష్ఠానం. ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్‌కు కీలక అవకాశం కల్పించిన అధిష్ఠాటం.. ఇప్పుడు బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరికొన్ని రోజుల్లో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరగనున్న క్రమంలో.. పార్టీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ల్లు, కో రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టింది. అయితే.. ఇందులో తెలంగాణ నుంచి సీనియర్ నేత అయిన ఎంపీ కె. లక్ష్మణ్‌ను బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.



02

## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట..!

కొంతకాలంగా నడుస్తున్న ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈరోజు (అక్టోబర్ 16న) నాంపల్లి కోర్టు విచారణ చేపట్టాల్సి ఉండగా.. విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను నవంబర్ 14వ తేదీకి వాయిదా వేసింది.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటాం

- మొదటి పంట కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది
- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నల్లగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



02

# పోరాటం చేస్తాం

**క్విక్‌టుడే, హైదరాబాద్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కీలక సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా మూసీ సుందరీకరణ, హైడ్రాపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చర్చించనున్నారు. అనంతరం మూసీ, హైడ్రాపై భవిష్యత్ కార్యచరణను ప్రకటించనున్నారు. బాధితుల తరుపున ఇప్పటికే బీఆర్ఎస్ లీగల్ సెల్ కోర్టుల్లో కేసులు వేసింది. ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే.. బాధితులతో కలసి ప్రత్యక్ష పోరటాం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ప్రస్తుతం తెలంగాణలో మూసీ వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంపై అధికార కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో భారీ దోపిడీకి కుట్ర చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సీరియస్ అయిన కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూసీ ప్రాజెక్టులో రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్ జరుగుతోందని.. ఇందులో రూ. 25 వేల కోట్లు ఢిల్లీకి పంపే ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సొమ్మును లూటీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే.. ఖానాపూర్




నియోజకవర్గం ఉట్నూర్ పీఎస్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారామె. కేటీఆర్ ఆరోపణలకు సంబంధించిన విజువల్స్‌ని పోలీసులకు అందజేశారు. వీటి ఆధారంగా ఉట్నూర్ పోలీసులు కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు.కాగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి అన్నీ రంగాలు కుదేలయ్యాయని బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు అన్నారు. వ్యవసాయ, విద్యా, విద్యుత్ రంగాలు అధ్వానంగా మారాయని బీర్ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గురుకులాల బిల్డింగులకు కనీసం అద్దె చెల్లించలేక విద్యార్థులను రోడ్డుపైకి తెచ్చారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ ట్విటర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

### కేటీఆర్ ట్వీట్ ఇదే..

**"బడా భాయ్ (ప్రధాని మోదీ) రాష్ట్రంలో పత్తి రైతులకు పట్టాభిషేకం జరుగుతుంటే చోటా భాయ్ (రేవంత్ రెడ్డి) పాలనలో మాత్రం పత్తి రైతులు చిత్తు అయ్యారు. గుజరాత్‌లో మద్దతు ధరకు మించి క్వింటా పత్తి ధర రూ.8,257 పలుకుతోంది. కానీ తెలంగాణలో క్వింటా ధర కేవలం రూ.5వేలేనా.. రెండేళ్ల కిందట పత్తి క్వింటా ధర రూ.10 నుంచి రూ. 15 వేల వరకూ పలికింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి మారింది. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ.. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా.. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు, నేడు కష్టించి పండించినా పంట కొనుగోలు చేయరా.. పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతోంది. ముందుచూపు లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే పత్తి రైతులకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతోంది" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.**



# ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటాం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. అక్టోబర్ 16. (క్విక్ టుడే న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీని చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి సీ బత్తాయి మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు ఘమచేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే
31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు ,పంట కాలానికి 7500 రూపాయలు రైతు భరోసా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు భరోసా చేస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమా ను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పత్తి ని సైతం అలాగే తేవాలని, ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు .ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని ,ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఆయిల్ పామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు వేసే అవకాశం ఉందని, 5 సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్నగర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత నల్గొండలో ఫాక్టరీ కట్టిస్తామని వెల్లడించారు.

### రైతు సంక్షేమం కోస ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుంది

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు, రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు రుణ మాఫీ లో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని,రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని ,సుమారు 50 వేల ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు.**




## వైసీపీ నేత సజ్జలకు బిగ్ షాక్..

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసులు దూకుడు పెంచారు. వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేశారు. 2021లో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయనకు మంగళగిరి గ్రామీణ పోలీసులు నోటీసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10:30గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు. విచారణ నిమిత్తం మంగిళగిరి పోలీస్ స్టేషన్‌కు రావాలని నోటీసులో తెలిపారు. 2021 అక్టోబర్ 19న అప్పటి వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన ఆ పార్టీకి చెందిన మూకలు టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఫర్నిచర్, కార్లు, అద్దాలు ధ్వంసం చేసి వీరంగం సృష్టించారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు వైసీపీ నేతలను విచారించగా.. తాజాగా సజ్జలకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు ఈ కేసులో కీలక నిందితుడు వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, ఆ పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సన్నిహితుడు చైతన్య సోమవారం రోజున మంగళగిరి కోర్టులో లొంగిపోయారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం విజయం సాధించిన నాటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. అయితే తాజాగా అతను కోర్టులో లొంగిపోయారు. అలాగే సోమవారం నాడు వైసీపీ నేతలు అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలసిల రఘురామ్‌ను మంగళగిరి పోలీసులు స్టేషన్‌కు పిలిచి విచారణ జరిపారు. దాడి సమయంలో తీసిన ఫొటోలను చూపించి పలు ప్రశ్నలు సంధించారు. అయితే ఈ కేసును సీఐడీకి అప్పగించాలని ఏపీ ప్రభుత్వం ఆదివారం నిర్ణయించింది. కేసు విచారణ పూర్తిగా సీఐడీ చేతికి వెళ్లే వరకూ మంగిళగిరి పోలీసులు దర్యాప్తు చేస్తారు.

## నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం మోపాలి

### ఎక్సైజ్ అధికారులకు డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు



డ్రగ్స్, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం మోపాలని డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ టాస్క్ ఫోర్స్ అధికారులను అదేశించారు. మంగళవారం అబ్కారీ భవన్‌లో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 56 కేసులు నమోదు చేశారని.. 53 మందిని అరెస్టు చేసి 111 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దూల్‌పేట్‌లో గట్టి చర్యలు చేపట్టడంతో గంజాయి వ్యాపారాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారం ఉందని, మరింత నిఘా పెంచి గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల్లో చార్జిషీట్స్ వేయాలని, లిక్కర్ అమ్మకాల్లో ధరల వ్యత్యాసాలు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఎస్‌కే పయాజోద్దీన్, కె.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ దీపావళి గిఫ్ట్..

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులు, పెన్షనర్లకు దీపావళి కానుకగా 3 శాతం కరవు భత్యాన్ని పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మూలవేతనంలో 50 శాతం ఉన్న డీఎం 53 శాతానికి చేరుతుంది. ఈ ఏడాది జూలై 1వ తేదీ నుంచి దీన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 10 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. కాగా, సార్వత్రిక ఎన్నికలకు ముందు మార్చిలో డీఏను 4 శాతం కేంద్రం పెంచింది. అది జనవరి 2024 నుంచి అమల్లోకి వచ్చింది. మూడు నెలల బకాయిలను ప్రభుత్వం చెల్లించింది. ఏటా ప్రభుత్వం రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను సవరిస్తుంటుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ కరవు భత్యాన్ని నిర్ణయిస్తారు. ఆల్ ఇండియా కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఏఐసీపీఐ) ఆధారంగా డీఏ పెంపుదలను లెక్కిస్తారు.

## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట..!

**క్విక్‌టుడే, హైదరాబాద్**



కొంతకాలంగా నడుస్తున్న ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈరోజు (అక్టోబర్ 16న) నాంపల్లి కోర్టు విచారణ చేపట్టాల్సి ఉండగా.. విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను నవంబర్ 14వ తేదీకి వాయిదా వేసింది. విచారణ చేపట్టాల్సిన న్యాయమూర్తి సెలవులో ఉండటంతో.. కేసును కోర్టు వాయిదా వేసింది. అయితే.. రోజు జరిగే విచారణకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావాల్సి ఉండగా.. ఆయన ఇతర పనుల రీత్యా హాజరుకాలేదు. మరోవైపు.. జడ్జి కూడా లేకపోవటంతో.. విచారణను నవంబర్ 14వ తేదీకి వాయిదా వేశారు. దీంతో.. మరో నెల రోజుల పాటు రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది.

# నైజీరియాలో ఘోర ప్రమాదం

## ఆయిల్ ట్యాంకర్ పేలి 94 మంది దుర్మరణం

**నైజీరియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 94 మంది దుర్మరణం చెందారు. జిగావా రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీస్ ప్రతినిధి లావన్ ఆడమ్ పేర్కొన్నారు. హైవేపై ట్యాంకర్ వెళ్తున్న సమయంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తాపడిందని పేర్కొన్నారు. వాహనం బోల్తాపడ్డ ట్యాంకర్ నుంచి ఇంధనం తీసుకువెళ్లేందుకు స్థానికులు పెద్ద ఎత్తున రావడంతో పేలుడు సంభవించిందని పేర్కొన్నారు. గత ఆదివారం నైజీరియాలో ఆయిల్ ట్యాంకర్ పేలడంతో 48 మంది మృతి చెందినట్లు ఆ దేశ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఏజెన్సీ పేర్కొంది. వాస్తవానికి నైజీరియాలో సరుకు రవాణాకు రైల్వే వ్యవస్థ లేవు.**



**రహదారులపై ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. నైజీరియాలోని ఫెడరల్ రోడ్ సేఫ్టీ కార్ప్స్ ప్రకారం.. 2020లో మాత్రమే 1,531 గ్యాసోలిన్ ట్యాంకర్ ప్రమాదాలు జరిగాయి. ఫలితంగా 535 మంది ప్రాణాలు కోల్పోగా.. 1,142 మంది గాయపడ్డారు.**

## హరియాణా సీఎంగా సైనీ రేపు ప్రమాణ స్వీకారం..

### మోదీ, చంద్రబాబుసహా హాజరుకానున్న ప్రముఖులు

హరియాణా సీఎంగా నయబ్ సింగ్ సైనీ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. బుధవారం హరియాణా బీజేపీ శాసనసభా పక్ష భేటీ జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ పరిశీలకులుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్ విజ్ లు సమావేశంలో నయబ్ సింగ్ సైనీ పేరును ప్రతిపాదించగా.. సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. కొత్త సీఎంగా ఎన్నికైన సైనీకి అమిత్ షా, బీజేపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన హరియాణా సీఎంగా మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.మనోహర్ లాల్ ఖట్టర్ స్థానంలో హరియాణా సీఎంగా సైనీ ఈ ఏడాది మార్చిలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించగా.. కాంగ్రెస్ పార్టీ 37 స్థానాలకే పరిమితమైన విషయం తెలిసిందే. దీంతో వరుసగా మూడోసారి బీజేపీ హరియాణాలో అధికారాన్ని చేపట్టేందుకు కావాల్సిన స్థానాలను గెలుచుకుంది. అయితే, సీఎం పదవిపై పలువురు పేర్లను బీజేపీ అధిష్టానం పరిశీలించగా.. చివరకు నయాబ్ సింగ్ సైనీనే సీఎంగా పదవిలో కూర్చొబెట్టేందుకు నిర్ణయించారు. రేపు జరిగే నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ తోపాటు, ఏపీ సీఎం చంద్రబాబు నాయడు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు.

## తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్‌కు కీలక పదవి

తెలంగాణ బీజేపీ సీనియర్ నేత డాక్టర్ కె లక్ష్మణ్‌కు జాతీయ స్థాయిలో కీలక పదవిని అప్పగించింది ఆ పార్టీ అధిష్ఠానం. ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్‌కు కీలక అవకాశం కల్పించిన అధిష్ఠాటం.. ఇప్పుడు బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరికొన్ని రోజుల్లో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరగనున్న క్రమంలో.. పార్టీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్లు, కో రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టింది. అయితే.. ఇందులో తెలంగాణ నుంచి సీనియర్ నేత అయిన ఎంపీ కె. లక్ష్మణ్‌ను బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఇక.. కో రిటర్నింగ్ అధికారులుగా ఎంపీలు నరేష్ బన్సల్, డా. సంబిత్ పాత్రాతో పాటు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు రేఖా వర్మను నియమించింది అధిష్ఠానం. వీరి ఆధ్వర్యంలోనే.. బీజేపీ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని ఉత్తర్వుల్లో హైకమాండ్ పేర్కొన్నారు.



### సైబర్ క్రైమ్ అంబాసిడర్‌గా

# నటి రష్మిక

ఇండియన్ సైబర్ క్రైమ్‌కో ఆర్డినేషన్ సెంటర్ బ్రాండ్ అంబాసిడర్‌గా... ప్రముఖ నటి రష్మిక మందన్న... సైబర్ భద్రతపై ప్రజల్లో అవగహన పెంచే క్రమంలో కేంద్రం రష్మికని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్టు సమాచారం.